క్లుప్తంగా

వడ్డెర్లకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం



దాచేపల్లి : వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వడ్డెర్లకు అండగా ఉందని వడ్డెర సంఘం నియోజకవర్గ కన్వీనర్ బత్తుల బయ్యన్న అన్నారు. కన్వీనర్‌గా నియమితులైన బయ్యన్నను సోమవారం వడ్డెర కార్మికులు అంజనాపురంలో సన్మానించారు. ఈ సందర్భంగా బయ్యన్న మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వడ్డెర్లకు క్వారీ లీజుకు ఇప్పించారని చెప్పారు. వడ్డెర్లను ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యే కాసు కృషి చేస్తున్నారని, వడ్డెర్ల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. సంఘం కార్మిక విభాగం కన్వీనర్‌గా నియమితులైన తమ్మిశెట్టి రామకృష్ణను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వడ్డెర కార్మికులు పాల్గొన్నారు.

మహాత్ముని విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన



గురజాల : జాతిపిత మహాత్మాగాంధీ నూతన విగ్రహ ప్రతిష్టకు సోమవారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీబొమ్మ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీబొమ్మ సెంటర్‌లో పాత విగ్రహన్ని తొలగించి నూతన విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్‌లు షేక్ బడేజానీ, మన్నెం కన్యాకుమారి ప్రసాద్, షేక్ నాగులుమీరా, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎన్‌సీసీ శిబిరం



పిడుగురాళ్ల: పట్టణంలోని తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల ప్రాంగణంలో జరుగుతున్న ఎన్‌సీసీ–8 (వార్షిక శిబిరం) ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. శిబిరంలో మూడవ రోజైన సోమవారం క్యాడెట్‌లకు కవాతు, పీఎం ర్యాలీ, గార్డ్ ఆఫ్ ఆనర్, టెంట్ నిర్మాణం, వ్యాయామం, యోగా అంశాలలో తర్ఫీదు ఇచ్చారు. చిరు ధాన్యాల ఆవశ్యకతపై లెఫ్టినెంట్ జె.వెంకటేశ్వరరావు అవగాహన కల్పించారు. ఎన్‌సీసీ క్యాడెట్ పోస్టర్ ప్రజెంటేషన్‌తో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణలో భాగంగా సాంస్కృతిక అంశాలలో తర్ఫీదు కల్పించటం జరిగిందని తెలిపారు. క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ సీఎస్ సిద్ధూ ఆధ్వర్యంలో జరుగుతున్న శిబిరాన్ని ఎస్‌ఎం విజయక్ష మోహితీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వోలు జి.నారాయణమూర్తి, ఎ.పావని, సూపరింటెండెంట్ యశోద, అనిల్‌కుమార్, ట్రైనింగ్ జేసీవో గురుమూర్తి, ఆర్మీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తా



రెంటచింతల: గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేసి మౌలిక వసతుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెడతానని రెంటచింతల గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ పేర్ల చౌడమ్మ అన్నారు. సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టిన ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆశీస్సులతో 81 ఏళ్ల వయస్సులో మేజర్ గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా అవకాశం కలిగిందన్నారు. పార్టీ పెద్దలు, ఉన్నతాధికారుల సహాయ సహకారాలతో తాగునీటి ఎద్దడిలేకుండా చర్యలు చేపట్టి, పారిశుద్ధ్య పనులకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి గ్రామాభివృద్ధికి పాటుపడతానన్నారు. అనంతరం చౌడమ్మను అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు సన్మానించారు. కార్యదర్శి జి.అనంత కోటేశ్వరరావు, దుర్గి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, మల్లిఖార్జునస్వామి దేవస్థానం చైర్మన్ పల్లెర్ల లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు శ్యామల రవి కిశోర్ రెడ్డి, పల్లెర్ల కోటిరెడ్డి, పేర్ల ముత్తయ్య, గాదె కిరీటిరెడ్డి, గంజి బాలరెడ్డి, ముక్కంటి, బోయిన కొండ తదితరులున్నారు.

రీ సర్వేకు సహకరించాలి

రాజుపాలెం: రీ సర్వేకు రైతులందరు సహకరించాలని తహసీల్దార్ ఉన్నీస్సా బేగం తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రీ సర్వేపై రాజుపాలెం, బ్రాహ్మణపల్లి రైతులకు అవగాహన సమావేశం సోమవారం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రీసర్వే వలన రైతుల సమస్యలు తీరతాయని తెలిపారు. సర్పంచ్ పులిబండ్ల అశోక్ మాట్లాడుతూ సర్వే అధికారులు రైతుల చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. బ్రాహ్మణపల్లి సర్పంచ్ ఓర్సు వెంకటపతి, డిప్యూటీ తహసీల్దార్ నళిని, సర్వే అధికారులు పాల్గొన్నారు.


అమ్మా.. జగజ్జననీ .. పాహిమాం



సత్రశాల దేవస్థానంలో బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భ్రమరాంబిక అమ్మవారు



పిడుగురాళ్ల పట్టణంలోని గంగమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక అలంకరణలో గంగమ్మ తల్లి



పిడుగురాళ్ల పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అన్నపూర్ణదేవిగా అమ్మవారు



పిడుగురాళ్ల పట్టణంలోని కనక దుర్గ అమ్మవారి దేవాలయంలో గాయత్రి దేవిగా అమ్మవారు

పిడుగురాళ్ల: పట్టణంలోని పలు దేవాలయాల్లో వేంచేసియున్న అమ్మవార్లు సోమవారం పలు అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్న వరాత్రులను పురస్కరించుకొని పట్టణంలోని గంగమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే జానపాడు రోడ్డులోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. భవానీనగర్‌లో వేంచేసియున్న కనక దుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే బ్రహ్మగారి దేవాలయంలో, బోలా లింగేశ్వరస్వామి దేవాలయంలో, నాగులగుడి దేవాలయంలో అమ్మవార్లు పలు అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆయా ఆలయ పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

బాలాత్రిపుర సుందరీదేవిగా భ్రమరాంబిక అమ్మవారు

రెంటచింతల : దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని సత్రశాల వద్ద వేంచేసిన అతిపురాతనమైన గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో శ్రీ భ్రమరాంబిక అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో పూజలు అందుకున్నారు. ఉదయం 5.30 గంటల నుంచే భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో కుంకుమపూజ, హోమాలను నిర్వహించారు. స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు లలితా త్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పాలువాయి జంక్షన్ వద్ద త్రిశక్తిపీఠంగా విరాజిల్లుతున్న శ్రీకనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో దుర్గా అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకారంలో, లక్ష్మీదేవి శ్రీదేవి అలంకారంలో, సరస్వతి దేవి గౌరిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం మహాన్నదానం చేపట్టారు. సత్రశాల దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి, శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, కనకదుర్గ అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు యేచూరి సాంబశివరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మహాలక్ష్మమ్మకు కుంకమ పూజలు

పిడుగురాళ్ల: పట్టణంలోని మయాబజార్‌లో వేంచేసియున్న మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవాలయం వద్ద కుంకమ పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. దేవిశరన్నవరాత్రులు పురస్కరించుకొని అమ్మవారికి వేపాకులతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం మహిళా భక్తులు అమ్మవారికి కుంకమ పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ పూజారాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



మహాలక్ష్మమ్మకు వేపాకులతో ప్రత్యేక అలంకరణ



కుంకమ పూజలు నిర్వహిస్తున్న మహిళా భక్తులు

కనక దుర్గమ్మకు ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే

పిడుగురాళ్ల: దేవి శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని కనక దుర్గమ్మ అమ్మవారి దేవాలయానికి గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సోమవారం హాజరయ్యారు. ఎమ్మెల్యే కాస కనక దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం దుశ్శాలువాతో ఎమ్మెల్యేను సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మాజీ జెడ్పీటీసీ వీరభద్రునిరామి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పేదల పెన్నిధి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి



గురజాల : పేదల పాలిట పెన్నిధి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి అన్నారు. స్థానిక బ్రహ్మనాయుడు సెంటర్‌లో సోమవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులు వారి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతగానో దోహదపడ్డాయన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణించినప్పటికి ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వెవైస్ చైర్ పర్సన్‌లు షేక్ బడేజానీ, మన్నెం కన్యాకుమారి ప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ షేక్ పీర్ అహ్మద్, మాజీ ఎంపీపీ వీరంరెడ్డి అమరారెడ్డి, ఉమ్మడి గుంటూరు రైల్వే బోర్డు మెంబర్ కొమ్మినేని రవిశంకర్, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ నాగులుమీరా, షేక్ నాసర్‌సైదా, యువ నాయకుడు జక్కా సత్యం, కొండా రామారావు తదితరులున్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పిడుగురాళ్లరూరల్: మండలంలోని గుత్తికొండ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు జరుగుతుందని మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తిలు హాజరవుతారని ఆయన తెలిపారు.

సురక్ష శిబిరానికి వెల్లువలా ప్రజలు



వైద్య సేవలందిస్తున్న డాక్టర్ నందగోపాల్



బీపీ పరీక్ష చేస్తున్న వైద్య సిబ్బంది



మంచికల్లు సురక్ష శిబిరంలో ఎంపీపీ చౌడేశ్వరి



మందులు పంపిణీ చేస్తున్న ఫార్మసిస్టులు

కారెంపూడి: మండలంలోని చింతపల్లి గ్రామంలో సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరానికి జనం పోటెత్తారు. సాయంత్రం 4.15 గంటలకే 827 మంది వైద్య శిబిరంలో ఉచిత వైద్య సేవలు పొందారు. శిబిరానికి వచ్చిన వారు ఓపీ రాయించుకొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆ ఫలితాలను సురక్ష కార్డులో నమోదు చేసిన అనంతరం సంబంధిత డాక్టర్ల వద్ద వైద్య సేవలు పొందారు. డాక్టరు రాసిన మందులు తీసుకుని ఎంతో తృప్తితో వెళ్లారు. డాక్టర్ ఆర్ ఆంజనేయులు నాయక్ క్యాంపు ఆఫీసర్‌గా సేవలందించారు. డాక్టర్ కె.నందగోపాల్, ఎండీ జనరల్, డాక్టర్ బి.దుర్గారావు, డాక్టర్ షేక్ కరిముల్లా ఆర్థోపెడిక్, డాక్టర్ ఆర్ విజయానాయక్‌లు వైద్య సేవలందించారు. కంటి సమస్యలున్న వారికి ఆప్తాలమిక్ ఆఫీసర్ శ్రీధర్, సిబ్బంది కంటి పరీక్షలు చేసి ఉన్నత వైద్యం కోసం పేర్లు నమోదు చేసుకున్నారు. గ్రామ ప్రజలు ఎంతో కాలంగా తమను వేధిస్తున్న అనారోగ్య సమస్యలకు ఉపశమనం పొందారు. రైతులు రైతు కూలీలు సైతం వైద్య సేవలు పొంది చిరకాల అనారోగ్య సమస్యలకు పరిష్కారం పొందారు. శిబిరం ప్రారంభ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంగులూరి హైమావతి రామకృష్ణయ్య, ఎంపీటీసీ టి.నిర్మల, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాస రెడ్డి, ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్డీ పి.సత్యప్రసాద్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఒక వరం

రెంటచింతల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్రంలో పలు వ్యాధులతో బాధపడే పేదలందరికీ ఒక వరమని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. సోమవారం ఆమె మండలంలోని మంచికల్లు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వెంటనే వైద్య సహాయం అందచేయనున్నట్లు తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న విప్లవాత్మకమైన పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేవన్నారు. సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య, ఆరోగ్య రంగంలో ఒక విప్లవం అన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొట్లపాటి చంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మిసీతారామిరెడ్డి, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ పద్మసీతారామి రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ జె.రాజారావు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి వైఎస్సార్ సీపీ పెద్దపీట

- రూ.13 కోట్ల 45 లక్షలతో రేగులగడ్డ, చెన్నాయపాలెం గ్రామాల అభివృద్ధి
- గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తుందని మారుమూల గ్రామాల్లో అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రేగులగడ్డ, చెన్నాయపాలెం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులిచింతల ముంపు గ్రామమైన రేగులగడ్డ నూతన గ్రామంగా ఏర్పడిన తర్వాత రూ.1కోటి 20 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టామన్నారు. గ్రామంలో డ్రైనేజీ, సైడ్ కాల్వలు నిర్మాణాలకు రూ.70 లక్షలు, స్కూల్ భవనానికి రూ.20 లక్షలు, జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ పైప్‌లైన్ ఏర్పాటుకు రూ.43 లక్షలు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గత తెలుగుదేశం 5 ఏళ్ల పాలనలో గ్రామానికి అరకొర నిధులు మాత్రమే ఇచ్చారని, అవి కూడా పనులు చేపట్టలేదని విమర్శించారు. వచ్చే రెండు నెలల్లో పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచినీరు అందిస్తామన్నారు. చెన్నాయపాలెం గ్రామంలో చర్చి ప్రహరీ నిర్మాణం, నూతన గ్రామ సచివాలయాన్ని, జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణాలను ఆయన ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ నాలుగున్నర ఏళ్ల పాలనలో గ్రామంలో సుమారు రూ.2కోట్ల 45 లక్షలతో అభివృద్ధి పనులు చేయగా, గత టీడీపీ పాలనలో కేవలం రూ.50 లక్షల పనులకు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. వేమవరం, చెన్నాయపాలెం గ్రామాల ప్రజల విద్యుత్ సమస్యలు తీర్చేందుకు రూ.2కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. నెల రోజుల్లో పూర్తి చేసి విద్యుత్ కష్టాలు తీరుస్తామన్నారు. ఇవి కాక ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా రెండు గ్రామాల్లో సుమారు రూ.9 కోట్లు ఇచ్చిందన్నారు. ప్రజల కోసం వైఎస్సార్ సీపీ నిత్యం పనిచేస్తుందని, మంచి చేసే ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉంటాయని ఆకాంక్షించారు. టీడీపీ పాలనలో నేతలు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజల బాగోగులు పట్టించుకోలేదని, ప్రజల కొరకు పనిచేస్తున్న ప్రభుత్వంపై నిందారోపణలు చేయడం తప్ప, టీడీపీ నాయకులు ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఎవరు మంచి చేసారో ప్రజలు తెలుసుకొని వచ్చే ఎన్నికల్లో ప్రజల పక్షాన, ప్రజల కొరకు నిరంతరం పని చేసే వైఎస్సార్ సీపీనే గెలిపించుకొని, రాష్ట్రానికి మరలా సీఎంగా జగన్ మోహన్‌రెడ్డినే చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, జెడ్పీటీసీ శివాయాదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మద్దు ప్రసాద్, జిల్లా కార్యదర్శి జిలుగు నరసింహారెడ్డి, సర్పంచులు జక్కుల కొండలు, అలవాల లక్ష్మిస్వామి, మండ్ల మంగమ్మ రామకోటయ్య, మాజీ సర్పంచులు గోవిందు, తిక్కా నాగేశ్వరరావు, పోలె సైమన్ (మండల ఎస్సీ విభాగం కన్వీనర్), మాజీ ఎంపీటీసీలు ముక్కంటి, వీర్ల వీరయ్య, శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకులు వట్టి రామిరెడ్డి, ఎంపీటీసీ సఫావత్ లక్ష్మి శ్రీను నాయక్, యార్డు డైరెక్టర్ వీర్ల కాశమ్మ సుబ్బారావు, మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రచ్చమల్లపాడు ఇన్‌చార్జి సర్పంచ్‌గా తిరుపతమ్మ



రచ్చమల్లపాడు ఇన్‌చార్జి సర్పంచ్‌గా నియామక ధ్రువీకరణ పత్రంపై సంతకం చేస్తున్న తిరుపతమ్మ

వెల్దుర్తి: మండలంలోని రచ్చమల్లపాడు గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి సర్పంచ్‌గా పిన్నెబోయిన తిరుపతమ్మ పదవీబాధ్యతలను సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మూడు జిల్లాల వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి హాజరై తిరుపతమ్మకు ధ్రువీకరణ పత్రం అందజేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పంచాయతీ ఎన్నికల సందర్భంగా పెద్ద మనుషుల ఒప్పందం మేరకు ఇప్పటి వరకు సర్పంచ్ బాధ్యతలు నిర్వహించిన తోట అనసూర్యమ్మ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లటంతో తిరుపతమ్మ పదవీబాధ్యతలు చేపట్టారు. సర్పంచ్ తిరుపతమ్మ గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ అభివృద్ధికి గ్రామ నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. అనంతరం తిరుపతమ్మను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మాచర్ల జెడ్పీటీసీ సభ్యుడు మండ్లి పెద మల్లుస్వామి, మాజీ ఎంపీపీ తోట వెంకయ్య, మాజీ సర్పంచ్‌లు పార్లపల్లి గాలయ్య, తోట అనసూర్యమ్మ, తోట ఆంజనేయులు, తోట వెంకటేశ్వర్లు, శీలం సైదారెడ్డి, డేరంగుల ఏగయ్య, ఎంపీటీసీ గార్లపాటి మంగమ్మ, ఎంపీడీఓ ప్రసాద్, ఈఓపీఆర్‌డీ మకట్‌లాల్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతా ఆదినారాయణ, గార్లపాటి వెంకటయ్య, ఐతంరాజు వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముగ్గురు దొంగల అరెస్ట్

రెంటచింతల: ద్విచక్ర వాహనం (పల్సర్) దొంగతనం చేసిన ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ సామెల్ రాజీవ్‌కుమార్ సోమవారం తెలిపారు. మండల కేంద్రమైన రెంటచింతలలో విత్తనాలు కొనుగోలు చేయడానికి వచ్చిన ఓ రైతు ద్విచక్ర వాహనాన్ని దొంగిలించిన శ్రీనివాస్, జోసఫ్, నరసింహారెడ్డిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి వాహనాన్ని స్వాధీనం చేసుకుని వారిని గురజాల కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి



వీవోఏలు, అంగన్‌వాడీ టీచర్సుతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

రెంటచింతల: బాల్య వివాహాలను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ–ఏపీ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాయంలో నిర్వహించిన బాల్య వివాహ రహిత భారతదేశం కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మైనర్ (బాలికకు 18 ఏళ్లు, బాలుడికి 21 ఏళ్లు నిండని) బాలబాలికల వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు జరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. అణుశక్తి కన్నా అక్షర శక్తి గొప్పదని గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలుచేస్తూ మారుమూల గ్రామాలలో, తండాలలో బాలబాలికలకు మెరుగైన విద్యను అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కార్యాలయం ముందు వీవోఏలు, అంగన్‌వాడీ టీచర్సుతో ప్రతిజ్ఞ చేయించారు.

8 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

పిడుగురాళ్ల: 8 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు గ్రామీణ ఎస్‌ఐ పఠాన్ రబ్బానీ ఖాన్ సోమవారం తెలిపారు. పట్టణ సమీపంలోని ఆక్స్‌ఫర్డ్ ప్రాంతంలో రహస్యంగా పేకాట ఆడుతున్నారని సమాచారం రావటంతో దాడులు నిర్వహించామని, పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకోవటం జరిగిందని తెలిపారు. వారి వద్ద రూ.లక్ష ఆరువేల రెండు వందలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ పఠాన్ రబ్బానీ ఖాన్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా జూదాలకు పాల్పడితే అటువంటి వారిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని ఎస్‌ఐ పేర్కొన్నారు.

ముత్యాలమ్మ తల్లి.....చల్లగా దీవించమ్మా



ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న పీవీఆర్ తదితరులు

మాచవరం: ప్రజలందరినీ ముత్యాలమ్మ తల్లి చల్లగా దీవించాలని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట రామిరెడ్డి వేడుకున్నారు. మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి కొలుపులు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇటీవల గ్రామంలో మృతి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు శానంపూడి సత్యన్నారాయణ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీటీసీ శివాయాదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, గ్రామ సర్పంచ్ గాదె కనకారెడ్డి, ఆదిరెడ్డి, శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రోశయ్య తదితరులు ఉన్నారు.